بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِیْمِ نَحْمَدُہٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Huzur-e-Anwar 29.09.2015 (Telugu)**

**సత్కర్మలు, ప్రార్థనలో ఉత్సాహము తనంతటతాను కలుగదు. అల్లాహ్ తఆలా కృప, అనుగ్రహముతో ఇది లభించును. ఇందుకు మానవుడు ఆందోళన చెందక, ఈ అనుగ్రహము, శుభము కొరకు అల్లాహ్ తఆలాతో ప్రార్థన చేయుట అనివార్యము. ఈ ఉత్సాహము, కోరిక కలుగుటకు క్షమాపణ కోరుట తప్పనిసరి. షైతాన్ దాడుల నుండి సురక్షితముగా యుండుటకు క్షమాపణ అనివార్యము.**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 29.09.2015 తేదీన మస్జిద్ ఫజల్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

ప్రార్థనలో ఉత్సాహము ఎలా కలుగునని, మేము ప్రయత్నించినను ఆ స్థితి ఏర్పడదని కొందరు ప్రశ్నింతురు. స్థిరత్వ స్వభావముతో ప్రయత్నించుట దాసుని కర్తవ్యమని గుర్తుంచుకోవలెను. ఏది లభించినా అల్లాహ్ తఆలాతోటే లభించునను విశ్వాసము కలిగి యుండవలెను. అప్పుడే అల్లాహ్ తఆలాకు సమీపమునకు చేర్చు, స్థితి ఏర్పడును. అనంతరం ప్రార్థనోత్సాహమును పెంచును.

ప్రార్థనలో ఉత్సాహము ఎట్లు కలుగునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఒక సారి ఒకరు ప్రశ్నించిరి. వారిట్లనిరి. సత్కర్మలు, ప్రార్థనలో ఉత్సాహము తనంతటతాను కలుగదు. నాలో కలుగవలెను, నేను నా కృషితో కలిగించుకుంటానని మానవుడన్నచో అసాధ్యము. అల్లాహ్ తఆలా కృప, అనుగ్రహముతో ఇది లభించును. ఇందుకు మానవుడు ఆందోళన చెందక, ఈ నుగ్రహము, శుభము కొరకు అల్లాహ్ తఆలాతో ప్రార్థన చేయుట అనివార్యము. అలసిపోయి కూర్చొనకూడదు. శాశ్వతముగా ప్రార్థనలు చేయవలెను. ఈ దుఆలలో అలసిపోకూడదు. మానవుడు ఈ విధముగా స్థిరమైన స్వభావముతో కృషి చేసినచో తుదకు అల్లాహ్ తఆలా తన అనుగ్రహముతో మానవుని హృదయములో వ్యాకులత, ఆందోళనతో గల విషయమును కలిగించును. అనగా ప్రార్థన కొరకు ఉత్సాహము, ఆనందము, కోరికను కలిగించును. ప్రార్థనలో ఆనందము, ఇష్టము కలుగడం మొదలగును. కాని కృషి చేయనిదే, ప్రయత్నించనిదే ఒక్క మంత్రముతోనే నేను అల్లాహ్ తఆలాకు సమీపమునకు చేరేటట్లు లేదా ప్రార్థన ఉత్సాహము కలిగేటట్లు చేయవలెను, లేదా ఏదో ఒక వ్యక్తి దగ్గరకి పోయినచో అతడు మంత్రము వూది ఆరాధకునిగా చేయునంటే అది అసాధ్యము. ఇది అల్లాహ్ తఆలా పద్ధతి, సాంప్రదాయము కాదు. ఈ పద్ధతిన అల్లాహ్ తఆలాను పరీక్షించువాడు అపహాస్యము చేయును, తదనంతరం విఫలమగును. తుదకు ఫలితము ఏమి తేలుననగా అతడు వినాశనమగును. హృదయము అల్లాహ్ తఆలా చేతిలో యున్నదని గుర్తుంచుకొనుము. అతని అనుగ్రహము లేనిచో రెండవ రోజే క్రైస్తవుడగును, ఇస్లాంను వీడి మరో అధర్మములో చేరును. ధర్మము నుండి దూరము కావచ్చును. అందుకే సదా అతని అనుగ్రహము కొరకు దుఆ చేయుచుండుము. సత్పథముపై మిమ్ములను

కొనసాగించుటకు అనుక్షణం అతని అనుగ్రహము కొరకు ప్రార్థన చేయుము, అతని సహాయమును యాచించుము. అల్లాహ్ తఆలా అవసరము లేదని భావించువాడు మార్గభ్రష్టుడగును. ఎక్కడ అల్లాహ్ తఆలా అవసరము లేదని భావించిరో, అల్లాహ్ తఆలాను వీడిరో అల్లాహ్ తఆలాను మరచిపోయిరో, షైతాన్ అక్కడే దాడి చేయును, అతడు షైతాన్ అగును. మానవున్ని నాశనము చేయు విషము, ఉద్రేకము కలుగకూడదని, ఇందుకు మానవుడు క్షమాపణ యాచించుట అనివార్యము. క్షమాపణ యాచించుట దీని చికిత్స. షైతాన్ సమీపమునకు చేర్చు, మానవున్ని నాశనము చేయు ఈ విషము నుండి సరక్షితముగా యుండుటకు క్షమాపణ యాచించుము.

సుస్థిర స్వభావము, అల్లాహ్ తఆలా తప్ప మరెవరు లేరను విశ్వాసము తప్పనిసరి. అన్ని మార్గములను మూసివేసి అల్లాహ్ తఆలా వైపు మానవుడు మోకరిల్లినప్పుడే ప్రార్థన ఉత్సాహము కలిగించు ఆ స్థితి ఏర్పడును. శాశ్వతముగా అల్లాహ్ తఆలా వైపు మోకరిల్లవలెను. శాశ్వతముగా అతని నుండే సహాయము యాచించవలెను. షైతాన్ అనుక్షణం దాడి చేయుటకు సిద్ధముగా యుండును. అందుకే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లు ఉపదేశించిరి. ఈ ఉత్సాహము, ఆనందము కలుగుటకు క్షమాపణ యాచించుట అనివార్యము. షైతాన్ దాడుల నుండి సురక్షితముగా యుండుటకు క్షమాపణ యాచించుట తప్పనిసరి. క్షమాపణ యాచించి షైతాన్‌ను దూరము పారదోలినప్పుడే అల్లాహ్ తఆలా ఆశ్రయములోకి వచ్చుటకు కలత చెంది దుఆ కూడ చేయును. రోధించుచు క్షమాపణ కూడ యాచించును, మరింత ప్రగతి సాధించుటకు, అతని సామీప్య దారులను అన్వేషించుటకు కూడ దుఆ చేయును. మానవుని స్థితి ఇటులైనప్పుడు, ఈ స్థితి ఏర్పడినప్పుడు అల్లాహ్ తఆలా కూడ కరుణించును.

నిజమైన దాసునిగా అగుటకు, సత్కార్యములను చేయుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! సుస్థిర స్వభావముతో దీనిపై నిలుచుటకు అల్లాహ్ అనుగ్రహించుగాక! (ఆమీన్)

BOOK POST (PRINTED MATTER)

To,
..............................................................................
..............................................................................
..............................................................................